విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 28, సెప్టెంబర్ 2023

విద్యుత్ చార్జీలు తగ్గించాలి

- స్మార్ట్ మీటర్లు నిలిపి వేయాలి.. - సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్.. - ఎర్ర సైనికుల ధర్నా

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఏపీలో ప్రజలపై మోపిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీల శ్రేణులు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పాతఊరు పవర్ స్టేషన్ ఎదుట సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు శ్రీరాములు, రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సీపీఎం జిల్లా కార్యదర్శి రామ్ భూపాల్, సీపీఐ ఎమ్ ఎల్ జిల్లా కార్యదర్శి పెద్దన్న, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, ఎస్యుసిఐ నాయకుడు తబ్రేజ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా విద్యుత్ కార్యాలయం ప్రధాన గేటు మూసి వేసి సిబ్బంది లోనికివెళ్ళకుండా అడ్డంగా బైఠాయించారు. ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ళక్రితం ఎన్నికల ప్రచారానికి వచ్చిన వైసిపి అధినేత వైఎస్ జగన్ రెడ్డి కరెంటు ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఏడుసార్లువిద్యుత్ చార్జీలు పెంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ లకు తిలోదకాలిచ్చి అన్ని వర్గాల ప్రజలను ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయేలా చేశాడన్నారు. కేవలం విద్యుత్ చార్జీల పెంపుతో రూ.50 వేల కోట్లు ఆర్థికభారం ఎపి ప్రజలపై పడిందన్నారు సిఎం జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఉచితంగా కరెంటు ఇచ్చారని, సీఎం జగన్ తన తండ్రి ఆశయాలకు తూట్లు పొడిచి వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తున్నాడని ఏకరువుపెట్టారు. గతంలో బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమానికి రాజశేఖర్‌రెడ్డి మద్దతు పలక దం జరిగిందని గుర్తుకు తెచ్చారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించి రైతుల మెడలకు ఉరి తాళ్ళు బిగిస్తున్నాడని ఈ ప్రక్రియ వైసీపీ పతనానికి నాంది పలుకుతోందని దుమ్మెత్తి పోశారు. మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్ రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్ కేవలం 7 వేల 900లకు కొనుగోలు చేశారని, అయితే ఎపిలో వైసీపీప్రభుత్వం 32 వేల రూపాయలకు కొనుగోలు చేసి అదానీ కార్పోరేట్ కంపెనీకి దోచిపెడుతున్నాడని సీఎం జగన్‌పై నిప్పులు చెరిగారు. ఎపిలో స్మార్ట్ మీటర్ల సరఫరా కడప జిల్లా షిర్డీ సాయి ఎలక్ట్రికల్ సంస్థకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని విరుచుకుపడ్డారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు పోరాటం ఆగదని మిలిటెంట్ ఉద్యమానికైనా సిద్ధమేనని వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రాం భూపాల్ మాట్లాడుతూ గృహ,వ్యవసాయ రంగాల్లో విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించి వేలకోట్ల రూపాయలు ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య,నారాయణ స్వామి,నాయకులు అల్లిపీర, మల్రిస్వామి, నాగప్ప, రజాక్, చాంద్బాష, గాదిలింగ, సీపీఎం నాయకులు ఆర్వీ నాయుడు,వలి, ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలపై విస్తృతంగా తెలియజేయాలి

- జెడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు, చిన్నారులకు విస్తృతంగా తెలియజేయాలని జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. వరల్డ్ టూరిజం డే 2023 వేడుకల్లో భాగంగా జిల్లా టూరిజం కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన మోటార్ బైక్ ర్యాలీలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కమిషనర్ భాగ్యలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి ఛైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించేలా పర్యాటకరంగం గురించి తెలియజేయాలన్నారు. ఉమ్మడి అనంత జిల్లాలో ఉన్న గుత్తి కోట, లేపాక్షి, పెన్నోబిలం, తదితర పర్యాటక ప్రాంతాలను పిల్లలకు చూపించాలన్నారు. పిల్లలకు వారి పుట్టినరోజు నాడు మొక్కలను పెంచేలా ప్రోత్సాహించాలన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు

అర్జీలను తక్షణం పరిష్కరించాలి



విశాలాంధ్ర-కణేకల్లు: మండల కేంద్రంలోని కెసిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 91 అర్జీలను కలెక్టర్ ఎం.గౌతమి స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ స్పందన అర్జీలను తక్షణం పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. 91 అర్జీలను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ ఉంచకుండా జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు పరిష్కారం చూపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతి వారం బుధవారం, శుక్రవారం రోజుల్లో మండల స్థాయిలో జగనన్నకు చెబు దాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అర్జీలకు నాణ్యత కలిగిన పరిష్కారం గడువులోపు చూపించాలన్నారు. కార్యక్రమంలో సిపిఓ ప్రశాంత్ కుమార్, పిఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, పశువర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

ప్రీ రిపబ్లిక్ జయంతికి విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర -జెఎన్టియుఏ: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం తరఫున బుధవారం ప్రీ రిపబ్లిక్ పేరేడ్‌కు ఎన్ఎస్ఎస్ విభాగ నుండి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ అధికారి యం.రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ ల నుండి సుమారు 150 మందికి పైగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్న ఉన్నారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను దేశ రాజధాని డిల్లీ లో క్యాంపులో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నమన్నారు. జనవరి 26న జరిగే రిపబ్లిక్ పేరేడ్ డే క్యాంపులో ప్రతిభను చాటుతారు అన్నారు. ఈ ఎంపికైన విద్యార్థులను యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.రంగ జనార్ధన, రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్, డిఏపి ఆచార్య వి.సుమలత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యస్. శారద అభినందించారు.

చేనేతల జీవితాల్లో వెలుగులు..

- మాజీ ఎంపీ బుట్టా రేణుక

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు చేనేత నేస్తం లాంటి అనేక పథకాలతో చేనేతలు లబ్ధి పొంది ఆర్థిక అభివృద్ధి సాధించారని వారి జీవితాల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి వెలుగులు నింపారని కర్నూలు మాజీ ఎంపీ బుట్టా రేణుక అన్నారు. బుధవారం ఉరవకొండలో కుర్ని కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయం, కుల సంక్షేమ భవనం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి మాజీ ఎంపీ బుట్టా రేణుక, హాజరయ్యారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డిని చేనేతలందరూ ఆదరించాలన్నారు నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి తన వంతుగా రూ.50 వేలను విరాళంగా వైకాపా యువజన విభాగం జోనల్ నాయకులు ప్రణయ్ రెడ్డి ప్రకటించారు.

వర్షపు నీటిని ఒడిసి పట్టాలి..

విశాలాంధ్ర - జెఎన్‌టీయూఏ: సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకొని వర్షపు నీరు పొదుపు, మొక్కల సంరక్షణకు నూతన అడుగులు వేయాలని విద్యార్థులకు శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.పల్లె వెంకట కృష్ణ కిషోర్ సూచించారు. పివికెఐటి పాలిటెక్నిక్ కళాశాలలో సెకండ్ ఇయర్ ఈసీఈ బ్రాంచ్ చదువుతున్న విధ్యార్థులు క్లీన్, గ్రీన్ అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులు స్వచత గురించి చార్ట్స్ తో అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ శ్రీ జిఎస్ఎస్ వైభవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు .. కాలుష్య నియంత్రణ ఆరోగ్య సంరక్షణకు జీవనాడి మొక్కలు అని అన్నారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన చార్టులను చైర్మన్ పరిశీలించి అభినందించారు.

29న పివికెకె డిగ్రీ కళాశాలలో నియామకాలు

విశాలాంధ్ర - జేఎన్‌టీయూఏ: పివికెకె డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 29న హెట్రో కంపెనీ, ఆల్ సెట్ టెక్నాలజీస్ కంపెనీ ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వై.మునికృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రొడక్ట్ అండ్, టెక్ సపోర్ట్ ఉద్యోగ నియామకాలకు 2022-23లో డిగ్రీ, బి.టెక్ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని విజయ ఫలాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ వైసీపీ చెప్పినట్టు నడుస్తోంది

-చంద్రబాబుపై కుట్ర రాజకీయాలుసాగవు

-మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-ఆత్మకూరు: నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో వైసీపీ కనుసన్నల్లో పోలీసు వ్యవస్థ నడుస్తోందని, చంద్రబాబుపై ఈ కుట్ర రాజకీయాలు ఇంకెన్నాళ్ళో సాగవని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో బుధవారం కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన బాబుతోనే నేను కార్యక్రమంలో పరిటాల సునీత పాల్గొన్నారు. అదేవిధంగా నూతన టీడీపీ కార్యాలయాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుపై ప్రతి తెలుగువాడు స్పందిస్తున్నారని, ఆయన్ను అరెస్టు చేయించిన వైసీపీ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలను ప్రజల్లోకి తీసుకెళన్నామన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి కర పత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు అరెస్టు ఎంత కక్ష సాధింపుతో చేస్తున్నారన్న అంశాలను ప్రజలకు వివరించారు. అవినీతి కేసుల్లో నిండా మునిగిన సీఎం జగన్ ఆ మరకలను చంద్రబాబుకు అంటించాలన్న ఉద్దేశంతో ఇలా చేశారని దీనిని ప్రజలంతా గమనించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్రమంతా నిరసనలు తెలియజేస్తుంటే పోలీసులు అక్రమ అరెస్టులతో అడ్డుకుంటున్నారని విమర్శించారు. తాను శాంతియుతంగా ఆమరణ దీక్ష చేస్తుంటే పోలీసులు బలవంతంగా ఆస్పత్రికి తరలించారన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, యూత్ మండల అధ్యక్షుడు అంకె ఆనంద్, గుజ్జల వెంకటేష్, బోయ రామాంజనేయులు, బోయ లక్ష్మీనారాయణ, రమేష్, సురేంద్రరెడ్డి, రవితేజరెడ్డి బొమ్మయ్య, వేణుగోపాల్ రెడ్డి, బాలనాయక్, గోవిందనాయక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమంటూ విద్యుత్ చార్జీల బాదుడు

సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం అంటూ వ్యవసాయ రంగానికి, సామాన్యునికి విద్యుత్ చార్జీలను పెంచి వారిని దోచుకుంటున్నారని సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పవర్ హౌస్ వద్ద సిపిఎం, సిపిఐ, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఎస్ యు సి ఐ, ఎంపీఎం, సిపిఐ ఎం.ఎల్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామంటూ ముఖ్యమంత్రి అయినా వెంటనే అమలు చేశారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి తన తండ్రి ఆశయాలను తుంగలో తొక్కారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ దాదాపు 3,000 కిలోమీటర్లు పైగా పాద యాత్రలో ప్రతి ఇంటికి వెళ్లి విద్యుత్ చార్జీలను టిడిపి ప్రభుత్వం పెంచడంపై తన ప్రసంగంలో తన ప్రభుత్వం రాగానే ఉచిత విద్యుత్ ఇస్తానని మాట ఇచ్చారన్నారు. అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్ ఇవ్వకపోగా వ్యవసాయ చేస్తున్న రైతుల బోర్లకు స్మార్ట్ మీటర్లు అమలు చేస్తానని చెప్పడం రైతులను ద్రోహం చేశారని దుయ్యబట్టారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు ఉద్యమం కొనసాగుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్,జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి పెద్దన్న, ఎస్‌యు సిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఎం నగర్ కార్య దర్శి రామిరెడ్డి, ఆర్.వి నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య, వామ పక్ష నాయకులు నాగరాజు, ప్రకాష్, ఇర్ఫాన్, సురేష్, రామాంజనేయులు, యేసు రత్నం,మున్నిగోసియా పాల్గొన్నారు.

మారువేషంలో విద్యుత్ చార్జీల పెరుగుదలపై జాఫర్ నిరసన

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ పాత ఊరు పవర్ స్టేషన్ వద్ద బుధవారం ధర్నా చేపట్టేందుకు రెండు రోజుల క్రితమే వామపక్ష పార్టీలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బుధవారం తెల్లారుజామునుండే పోలీసులు సీపీఐ నాయకుల ఇళ్ళవద్దకు చేరుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తరలించేందుకు ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ జాగింగ్ కు వెళ్ళే క్రీడాకారుడుగా దుస్తులు ధరించి మాస్క్ పెట్టుకొని ఎవ్వరూ గుర్తు పట్టని రీతిలో పవర్ స్టేషన్ కు చేరుకున్నారు. అనంతరం విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో జాఫర్ పాల్గొన్నారు. దీంతో పోలీసులు అవాక్కయ్యారు.

ఉరవకొండ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పోలీస్ స్టేషన్ ను బుధవారం అనంతపురం జిల్లా ఎస్పీఅన్బు రాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రికార్డులను ఆయన పరిశీలించారు. కేసులు పూర్వపురాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ దాడులు సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లో ఎలా ఉన్నాయో పరిశీలించే కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ స్టేషన్ను కూడా పరిశీలించడం జరిగిందన్నారు. క్రైమ్ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన కోర్టుల ద్వారా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందన్నారు. రౌడీ షీటర్ల పై నిఘా పెంచాలని రౌడీ షీటర్ల పై ఉన్న కేసులను కూడా ఫాస్ట్ ట్రాక్ గా పరిష్కరించాలని సూచించడం జరిగింది అన్నారు. సీసీ కెమెరాలను కూడా పెంచాలని సమస్యలపై పోలీస్ స్టేషన్కు వచ్చే పిటీషనర్లకు సంబంధించిన సమస్యలను ఏడు రోజుల లోపల పరిష్కరించాలని అవి కూడా పిటిషనర్లు పూర్తిగా సంతృప్తి చెందేలా ఉండాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా కూడా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే ప్రధానంగా జూదం, ఐడి లిక్కర్, పిడిఎస్ బియ్యం అక్రమ తరలింపు, బెట్టింగులకు ఎవరు పాల్పడుతున్న 9440796800 అనే నెంబర్కు ఫోను గానీ లేదా మెసేజ్లు గాని చేస్తే అసాంఘిక కార్యక్రమాలు అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని ఫోను చేసిన వారి యొక్క సమాచారాన్ని రహస్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ సిఐ హరినాథ్, రూరల్ సీఐ శేఖర్, ఎస్సైలు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి...

విశాలాంధ్ర-గుంతకల్లు : గుంతకల్లులో ఉన్న ప్రైవేట్ పాఠశాల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీవో రవీంద్రకి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గం అధ్యక్షులు ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పట్టణంలో తల్లిదండ్రులతో వేలాది వేలు ఫీజులు వసులు చేస్తూ రేకుల షెడ్లు లోపాఠశాలలు స్కూల్ పైన కూడా వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజవర్గం కోశాధికారి వి.వినోద్, పటాన్ కార్యదర్శి అఖిల్ , అధ్యక్షులు శివమణి, పట్టణ కార్యవర్గ సభ్యుడు శ్యాంసుందర్, పట్టణ నాయకులు షేక్షావలి, వంశీ, విశ్వేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కోర్టును జిల్లాకు మార్చడం ఆపాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ధర్మవరం డివిజన్ పరిధిలో ఉన్న ఆర్డీవో కోర్టును జిల్లా కేంద్రానికి మార్చడం ఆపాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి రమణ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ధర్మారంలో ఉన్న ఆర్డీవో కోర్టును జిల్లా కేంద్రానికి మార్చడానికి ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. రైతులు తమ సమస్యల పైన ధర్మవరం ఆర్డీవో కోర్టుకు అనేకమంది వస్తుంటారు అన్నారు. ఆర్డీవో కోర్టు మార్పు వల్ల రైతుల అనేక సమస్యలు ఎదుర్కొంటారన్నారు. ధర్మవరం డివిజన్ పరిధిలో ఉన్న ఆఫీసులను జిల్లా సెంటర్కు మార్చడంతో డివిజన్ పరిధిలో ఉన్న రైతులు కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ముత్యాలప్ప, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమానంగా సాగునీరు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల పరిధిలోని హెచ్చెల్సీ సెక్షన్ పరిధిలో 9వ డిస్ట్రిబ్యూటరీ బ్రాంచ్ కాలువ పరిధిలో ఉన్న గోవిందవాడ, బొల్లనగుడ్డం, తారకాపురం గ్రామాల శివారులో ఉన్న ఆయకట్టు రైతులకు సమానంగా సాగునీరు అందిస్తామని హెచ్చెల్సీ అనంతపురం ఈఈ రమణారెడ్డి తెలిపారు. 9వ బ్రాంచ్ పరిధిలో కాలువలో సాగునీటి విషయంలో కొద్దిరోజులుగా ఇరుగ్రామాల రైతుల మధ్య గొడవ జరుగుతున్న నేపథ్యంలో ఈఈ రమణారెడ్డి పరిశీలించి రైతులతో మాట్లాడారు. హెచ్చెల్సీ నీరు ఈసారి ఆశించిన స్థాయిలో రావడం లేదని నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. అందరికీ సమానంగానే ఆయకట్టును బట్టి డ్రాప్ల వద్ద పైపులతో నీటిని అందినున్నామని రైతులందరూ సహకరించాలన్నారు. బొల్లనగుడ్డం ఆయకట్టుకు నీరు అందడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని గోవిందవాడ ఆయకట్టుకు వెళ్లేందుకు ఎక్కువ మోతాదులో పైపులు వేయడంతో దిగువకు రావడం లేదని బొల్లనగుడ్డం రైతులు వాదించారు. గతంలో కొన్ని తప్పిదాల వల్ల సమస్య తలెత్తిందని ఈ రోజు నుండి రైతులందరికీ సమానంగానే నీరు అందుతాయన్నారు. రైతులు గొడవలు పడకుండా పంటలను కాపాడుకోవాలన్నారు.

అంతఃకరణ శుద్ధితో ఇంజనీరింగ్ గమ్య సాధన

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: అంతఃకరణ శుద్ధితో ఇంజనీరింగ్ గమ్య సాధన సాధించాలని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్‌వి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠ్యాంశాలు, బోధన, అధ్యాపకుల మెళుకువలు అధ్యయనం, ప్రాంగణ నియామకాలకు సన్నద్ధత, ఇంజనీరింగ్ తో పాటు అదనపు కోర్సు పట్టాలపై సంక్షిప్తంగా అధ్యాపక బృందం, ప్రిన్సిపల్ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ఇంజనీరింగ్‌లో చేరిన ప్రతి విద్యార్థి గమ్య సాధనకు చేరువెయ్యేలా సాంకేతిక నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, స్నేహ తత్వం, వ్యక్తిత్వ వికాస విలువలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విభాగ్యపతులు, అధ్యాపకులు శివశంకర్, కళ్యాణి రాధా, విష్ణువర్ధన్, భారతి, ఆజిత దిలీప్, , బోధన, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కరువు మండలంగా కణేకల్‌ను ప్రకటించాలి : సీపీఐ వినతి

విశాలాంధ్ర-కణేకల్లు: మండల కేంద్రంలోనే జరిగిన జగనన్నకు చెబుదాం మరియు స్పందన కార్యక్రమం కలెక్టర్ గౌతమి, జిల్లా, మండల, అధికారుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సిపిఐ నాయకులు, కలెక్టర్‌తో మాట్లాడుతూ మండలంలో కరెంటు లేక, వర్షాలు లేక, వేరుశెనగ, పత్తి, మొక్కజొన్న, మిరప, టమోటా ఆముదము, మొదలగు పంటలు వేసి భారీ నష్టపోయారని, రైతులకు ఎకరాకు రూ.20,000 నుండి రూ.30,000 వరకు నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు,ఎంపీపీ సంధ్య, గ్రామ సర్పంచ్, పి నిర్మల, ఎర్రగుంట్ సర్పంచ్ వన్నూరమ్మ, ఇతర గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, టి కేశవరెడ్డి, రాజగోపాల్ రెడ్డి,ఇతర నాయకులు, ఆయా గ్రామాలకు సంబంధించిన సిసి రోడ్లు, పాత కాంట్రాక్ట్ బిల్లులు, కొత్త సిసి రోడ్లు, గృహాలు, ఇతర వర్క్స్ గురించి, రైతులకు డ్రిప్స్, స్ప్రింక్లర్ పైపులు, మరి, శిథిల వ్యవస్థలో ఉన్న, హెచ్ ఎల్ సి కెనాల్, బ్రిడ్జిలు, కల్వర్టులు, కాలువ పనులు, ఇతర పనుల గురించి. వినతిపత్రం ఇచ్చారు. అదేవిధంగా హంద్రీనీవా కాలువకు 36వ పిల్ల కాలువలకు, భూములు ఇచ్చిన రైతులుసర్వే చేసి, పాస్ బుక్స్ రికార్డులన్నీ తీసుకొని, ఇంతవరకు డబ్బులు పడలేదని తెలిపారు. అన్ని శాఖలు కలుపుకొని 85 ఫిర్యాదులు వచ్చినట్లు మండల్ తహసిల్దార్ రజాక్ వలి తెలిపారు.

సబ్సిడీ పప్పుశనగ విత్తనాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-యాడికి: రైతులు సబ్సిడీ పప్పు శనగ విత్తనాల కొరకు రైతు భరోసా కేంద్రాలలో ధరకాస్తు చేసుకో వాలని ఎం.ఎ. ఓ మహబూబ్ బాషా బుదవారం తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పప్పు శనగ విత్తనాలు ఒక ఎకరాకు 20 కేజీల బస్తాలు రెండు ఇవ్వడం జరుగుతుందని 20 కేజీల బస్తా ధర రూ.1620 రూపాయలు రాయితీ రూ .648 రూపాయలు పోను రైతు రూ .972 కట్టవలసి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎంకు బేడా బుడగ జంగం నాయకుల కృతజ్ఞతలు

విశాలాంధ్ర-ఉరవకొండ: బెడ బుడగ జంగం వర్గాన్ని మళ్లీ షెడ్యూల్ జాబితాలో చేర్చి వారికి న్యాయం చేయాలని కేంద్రానికి సిఫారసు చేస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేయడం పట్ల ఉరవకొండలోని బేడబుడగ జంగం కులస్తులు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బుధవారం స్థానిక వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం బేడ బుడగ జంగం సంఘం నాయకులు మహేంద్ర విలేకరులతో మాట్లాడుతూ బెడ బుడగ జంగం సామాజిక వర్గానికి కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో పిల్లల చదువులు, సంక్షేమం, ఉపాధిలాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను తమ సామాజిక వర్గం కోల్పోయింది అన్నారు. తమ న్యాయమైన సమస్యను గుర్తించి సానుకూలంగా పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూపిన చొరవ మరువలేనిది అన్నారు. తమ న్యాయమైన సమస్యను ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి కృషి కూడా మరువలేనిది అన్నారు. కార్యక్రమంలో బేడ బుడగ జంగం సంఘం నాయకులు నాగయ్య మారెన్న, బాబయ్య,సుధాకర,గోపి, అంజి, కుల్లాయప్ప,మల్లికార్జున, విజయ్, మారక్క పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 28, సెప్టెంబర్ 2023

లాఠీలు, తూటాలకు మేము భయపడం

- అరెస్టులతో కమ్యూనిస్టుల ఉద్యమాలను ఆపలేరు ..
- సిఎం జగన్ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరమే..
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాష్ట్రంలో ప్రజారంజ కంగా పాలన అందిస్తామని నమ్మబలికి ఓట్లు దండుకుని గద్దె నెక్కిన వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం మొదలైన నాటినుండే తన నియంత వైఖరి ప్రారంభమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఘాటుగా విమర్శించారు. టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రతిపక్ష పార్టీల ప్రజా ఉద్యమాలను అడ్డుకుంటే సహించేది లేదని బుధవారం సాయంత్రం కాగడాల ప్రదర్శనకు ప్రతిపక్ష పార్టీలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో జిల్లా కేంద్రంలో ఎలాంటి ప్రదర్శనలు, ర్యాలీలు చేపట్టకూడదంటూ పోలీస్ ఉన్నతాధికారులు ఆఘ మేఘలపై 30 యాక్ట్‌ను అమలు చేశారు. ఈ నేపథ్యంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్యను సీఐ రెడ్డప్ప నేతృత్వంలో వన్‌టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వం చేస్తున్న తప్పును నిలదీస్తే ప్రతిపక్షాలను అణచి వేసేందుకు సీఎం జగన్ పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రజా కంఠకుడుగా వ్యవహరిస్తు న్నాడని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో పాలక ప్రభుత్వాల నిరంకుశ విధానాలను వ్యతిరేకించే హక్కు రాజ్యాంగ బద్ధంగా ప్రతిపక్షాలకు ఉందన్నారు. సీఎం జగన్ ప్రతిపక్షాల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరికాదని తన నియంత వైఖరి మార్చుకోకపోతే తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు.

కరెంటు చార్జీలు తగ్గించేంతవరకు పోరాడుతాం

- రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ..
- సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

విశాలాంధ్ర-పుట్టపర్తి : పెంచిన కరెంటు చార్జీలు, నిత్యావసర ధరలు తగ్గించేంత వరకు పోరాటం ఆపేది లేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర పిలుపుమేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీస్ పరిపాలన సాగుతోందని, ఏపీలో జగన్ రాజ్యాంగం సాగుతుందన్నారు. లక్షల మంది ఉపాధ్యా యులు సిపిఎస్ రద్దు చేయాలని చలో విజయవాడ కార్యక్రమం చేయడంతో జగన్‌కు వణుకు పుట్టింది అన్నారు. రాష్ట్రంలో పోలీసులకు మాత్రమే ఒకటో తేదీ జీతాలు వస్తున్నాయని, అందుకే ప్రతిపక్షాలు రోడ్లపైకి రాకుండా పోలీసులపై జగన్మోహన్‌రెడ్డి ఒత్తిడి తెస్తున్నా రన్నారు. పోలీసు వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నా డన్నారు. అంగనవాడి కార్యకర్తలు గత రెండు రోజులుగా తమ సమస్యలపై పోరాడటానికి చలో విజయవాడ కార్యక్రమం చేపడితే వారిని ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారన్నారు. పాదయాత్రలో అందరికీ హామీలు ఇచ్చి అవి నెరవేర్చడానికి లక్షల కోట్లు అప్పులు తెస్తున్నాడు అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందన్నారు. మణిపూర్‌లో మహిళల నగ్నంగా రేప్ చేస్తే కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపానపు లేదన్నారు. మోడీకి భయపడి, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతులకు ఉరితాడు బిగిస్తున్నాడన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాత తప్పుడు కేసులో అక్రమ అరెస్టులు ఎక్కువై ఉన్నారు. అందులో సిపిఐ సిపిఎం నాయకులనే ఎక్కువగా అరెస్టు చేశారు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, రైతుసంగం జిల్లా కార్యదర్శి జెవి రమణ, మహిళసంగం నాయకు రాలు పవిత్ర, సిపిఐ నాయకులు శ్రీరాములు, వినోద్, వేమనారా యణ, కాటమయ్య, గోవిందరెడ్డి, సిపిఎం నాయకులు సుబ్బిరెడ్డి శ్రీనివాసులు బ్యాళ్ల అంజి, గంగాధర్, బాబ్జాన్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు మరింత దృష్టి సారించాలని ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాల యంలో బుధ వారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. వెంక టాపురం సర్పంచు శంకర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు మాటా ్లడుతూ ఉన్నతాధికారులు పదేపదే అదేశాలు జారీ చేస్తున్న క్షేత్రస్థాయిలో ఇసుక అక్రమ తరలింపులు యథేచ్ఛగా కొనసా గుతున్నదన్నారు. వేలాపాలా లేకుండా రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని మండల కోఆప్షన్ సభ్యులు నిషార్ అహమ్మద్ చెప్పారు. ట్రాన్స్కో ఏఈ రామ సూరారెడ్డి మెయిన్ సప్లై కారణంగానే అప్పుడప్పుడు విద్యుత్ నిలిచిపోతు న్నట్లు వివరణ ఇచ్చారు. లో ఓల్టేజ్ నివారణకు తుమ్మలకుంట్ల పల్లిలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ మం జూరైందన్నారు. సమావేశానికి వైస్ ఎంపీపీ మళ్లూరి లక్ష్మీదేవి, ఎంపీడీఓ వరలక్ష్మి, అంగన్వాడీ సూపర్వైజర్ విజయకుమారి, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ దీపికా రెడ్డి, డిటి జాకీర్, ఆర్ఐ నాగేంద్ర, గజ్జల శ్రీనివాసుల రెడ్డి, ఏపీఎం రమణప్ప, సర్పంచులు పాల్గొన్నారు

కీలక కేసులు గుర్తించాలి..

గంజాయి మట్కా పేకాటపై ఉక్కుపాదం మోపాలి : ఎస్పీ

విశాలాంధ్ర-గోరంట్ల: కీలక కేసులను గుర్తించి వాటిని సాక్షాధారాలతో నిరూపించి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం గోరంట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను పరిశీలించి, పోలీస్‌స్టేషన్ పరిసరాలను, స్టేషన్‌లో సీజ్ చేయబడిన వాహనాలు తదితర విషయాలపై ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా, క్రయ విక్రయాలు, మాదక ద్రవ్యాల వినియోగం, వాటి చెడు ప్రభావం, వాటిని వినియోగించిన వారికి విధించే శిక్షల గురించి పెద్ద పెద్ద హోర్డింగ్లు ఏర్పాటు చేసి ప్రజలు/ విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులలో పెండింగ్‌లో ఉన్న వారెంట్ లను అమలు చేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని తెలియజేసారు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు, గోరంట్ల స్టేషన్ సిఐ సుబ్బారాయుడు, సీసీ రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఉత్తమ పర్యాటక గ్రామంగా లేపాక్షి..

అవార్డు అందుకున్న సర్పంచ్ ఆదినారాయణ

విశాలాంధ్ర-లేపాక్షి: రాష్ట్రంలోని శ్రీసత్యసాయి జిల్లా లేపాక్షి ఉత్తమ పర్యాటక గ్రామంగా -2023 ఎంపికైన సందర్భంగా గ్రామసర్పంచ్ ఆదినారాయణ కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి విద్యావతి చేతులు మీదుగా బుధవారం ఉదయం న్యూఢిల్లీలో అవార్డు అందుకున్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును అందు కోవడం చాలా ఆనందంగా వుందని సర్పంచ్ పేర్కొన్నారు. 31 రాష్ట్రాల నుండి వచ్చిన 795 దరఖాస్తులో లేపాక్షి గ్రామాన్ని కేంద్ర పర్యాటక శాఖ ఎంపిక చేయడం పట్ల సర్పంచ్ పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

చంద్రబాబు నాయుడు త్వరలో బయటికొస్తారు : పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు పెట్టారని, చట్టపరంగా న్యాయపరంగా నెగ్గి త్వరలో వారు బయటకు వస్తారని ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 21వ 22వ వార్డులలో "బాబుతో నేను"అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వార్డులలో ప్రజలతో మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు, వైయస్సార్సీపీ చేపడుతున్న విధి విధానాలపై వివరించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి కూడా ప్రజలకు వివరించారు. తదుపరి రాజా చైతన్య కరపత్రాన్ని ఇంటింటా పంపిణీ చేశారు. అదేవిధంగా సెల్ నెంబర్ 9261292612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి చంద్రబాబు అరెస్టును వ్యతిరేకించాలని కోరారు. స్కిల్ డెవలప్మెంట్ అంశంలో ఎలాంటి స్కాము జరగలేదని నిధులకు సంబంధించి పక్క లెక్కలు ఉన్నా కూడా వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేయడం దారుణం అన్నారు. ఇవేమీ పట్టించుకోకుండా సిఐడి అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో తమ విధులను నిర్వర్తిస్తూ అరెస్టు చేయడం తగదని హితవు పలికారు. కోర్టులోనే న్యాయ పోరాటాలు చేసి విజయాన్ని సాధిస్తామని తెలిపారు. నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడిని అనేక ఇబ్బందులు పెట్టి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని, ఆ ఆనందం తాత్కాలికమేనని వారు గుర్తు చేశారు.

మెరుగైన సేవలందించేందుకే స్పందన..

- కలెక్టర్ పి. అరుణ్ బాబు

విశాలాంధ్ర-బుక్కపట్నం: గ్రామ స్థాయిలోని సమస్యలను మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపేందుకే స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. బుధవారం బుక్క పట్నం మండల కేంద్రంలోని జామియా షాదీ మహల్‌లో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి 100 వినతులను జిల్లా కలెక్టర్ పి .అరుణ్ బాబు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె .కార్తీక్, డిఆర్ఓ కె.కొండయ్య, ఆర్డీఓ భాగ్య రేఖ, డిఆర్‌డిఏ పిడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హతలు ఉన్నవారు వెంటనే వారి పరిధిలోని సచివాల యాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ది పొందాలన్నారు. ఈనెల 30న ప్రారంభమవుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అక్టోబర్ 1న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఒక గంట సమయాన్ని కేటాయించి పరిసరాల్లో శ్రమదానం చేసి ఆహ్లాదకరమైన వాతావరణం నింపాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి నేతృత్వంలో పలువురు పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమం లో సిపిఓ విజయ్ కుమార్, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, పీఆర్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి లక్ష్మి కుమారి, డిపిఓ విజయ్ కుమార్, సర్పంచ్ నాగలక్ష్మి రాజు, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్‌రెడ్డి తాహసీల్దార్ కరుణాకర్, ఎంపీడీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

పశువుల దాణ నాణ్యతగా ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పశువులకు పెట్టే దాన నాణ్యతగా ఉంటేనే పశువులు ఆరోగ్యంగా ఉంటాయని పశువుల సహాయ సంచాలకులు డాక్టర్ వీరభద్రయ్య తెలిపారు. బుధవారం అంజనా శక్తి ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలలో పశువుల దానాలు రైతులకు విక్రయిస్తున్నారని, ఇటీవల దానాలో 20 శాతం మాంసకృతులు ఉన్నాయన్న నెపముతో ధరలు పెంచడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే దానాలో ఆ మాంసకృత్తులు ఉన్నాయా? లేదా? అన్న విషయాన్ని పరిశీలించడానికి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. శాంపుల్స్ సేకరించి జిల్లా కేంద్రా కార్యాలయానికి పంపనున్నట్లు చెప్పారు. ఈ నమూనాలు ఏవి హెచ్ ఆధ్వర్యంలో సేకరించడం జరిగిందన్నారు.

.చంద్రబాబు విడుదల కావాలని జల దీక్ష

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని చెరువులో బుధవారం తెలుగుదేశం నాయకులు జలదీక్ష నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును వైసిపి కక్షపూరితంగా అరెస్టు చేసిందని, ఆయన కడిగిన ముత్యంలా బయటకు రావాలని ఆకాంక్షించారు. సైకో పోవాలి సైకిల్ రావాలి నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, గద్దం మోహన్, రియాజ్,మల్లెల నారాయణస్వామి, తుమ్మల సూరి, జయచంద్ర, అయూబ్, ప్రతాప్, చంద్ర, మాధవ, బాలాజీ, లోకేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

చేతులకు సంకెళ్లతో వినూత్న నిరసన

విశాలాంధ్ర-పుట్టపర్తి: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేతులకి సంకెళ్లు వేసుకుని వినూత్న నిరసన తెలిపినట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో చేపట్టిన దీక్షలకు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ సంఘీభావం తెలిపారు. పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకొని కుట్రపూరితమైన చర్యలు చేపడుతున్నదన్నారు. ఆ భగవంతుడు ముఖ్యమంత్రికి మంచి బుద్ధిప్రసాదించాలని కోరారు. టీడీపీ పరిశీలకులు బచ్చల పుల్లయ్య, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, కౌన్సిలర్ రత్నప్ప చౌదరి, శ్రీరామ్‌రెడ్డి, యశోదమ్మ, చెన్నకృష్ణమ్మ పాల్గొన్నారు

చంద్రబాబు మచ్చలేని మహానాయకుడు

విశాలాంధ్ర-పెనుకొండ: నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు,బి కే పార్థసారథి ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గము, మరియు పట్టణ కార్యకర్తలు నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వద్ద 15వ రోజు సామూహిక రిలే నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టారు. కార్యకర్తలను ఉద్దేశించి పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు మచ్చలేని మహానాయకుడిగా వెలుగొందాడని, ఆయనకున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం ఆయన్ను లేనిపోని కేసులలో ఇరికిస్తున్నారని, ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డికి త్వరలోనే గ్రహణం పట్టనుందని చెప్పారు.

చిగిచెర్ల ఓబిరెడ్డికి పరిటాల శ్రీరామ్ పరామర్శ

విశాలాంధ్ర-ధర్మవరం: చిగిచెర్ల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ ఓబిరెడ్డి గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ బుధవారం గ్రామానికి వెళ్లి ఓబిరెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు ఎల్.నారాయణ చౌదరి, గోనుగుంట్ల విజయ్‌కుమార్, రామ్మూర్తి నాయుడు, ఎల్ నరేంద్రచౌదరి ఉన్నారు. అంతకుముందు పరిటాల శ్రీరామ్‌తో గ్రామస్తులు, యువ కులు అప్యాయంగా పలకరించి సెల్ఫీలు దిగారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు, చిగిచెర్ల నాయకులు పెద్దిరెడ్డి శివారెడ్డి, సుబ్బప్ప గారి ఓబిరెడ్డి, రాఘవరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గణేష్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడల పట్ల అందరూ చక్కటి అభ్యసన పొందాలి

విశాలాంధ్ర-ధర్మవరం: క్రీడల పట్ల అందరూ చక్కటి అభ్యసన పొందితే, క్రీడలు విజయవంతం అవుతాయని కళాజ్యోతి అధ్యక్షులు నారాయణ, శిరీష పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని కళాజ్యోతిలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ తరఫున చెస్ పోటీలను శిరీష, కళా జ్యోతి అధ్యక్షులు నారాయణ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాల చెస్ క్రీడాకారులకు చెస్ ఆర్బిటర్స్ శివకృష్ణ, మల్లికార్జున, ఆదిరత్నం హుస్సేన్ వ్యవహరించారు. ఈ చెస్ పోటీల్లో అండర్- 14, అండర్- 17 బాలురు, బాలికలు పాల్గొన్నారు. మొత్తం 262 మంది చెస్ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభ చాటారని తెలిపారు. చెస్లో విజేతలకు బహుమతుల దాత సీబా రామలింగయ్య వారి కుటుంబంలో చేత పంపిణీ చేశారు. దాదాపు 400 మంది క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లకు భోజన వసతిని శిరీష దాతగా నిర్వహించారు. తదుపరి టోర్నమెంట్ వసతులకు దాతలుగా డాక్టర్ సూర్యనారా యణ రెడ్డి, సింగనమల రామకృష్ణ, రోటరీ క్లబ్ నరేందర్ రెడ్డి దాతలుగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ సిబా నగేష్ గుప్తా, హిందీ పండేటి వేణుగోపాల చార్యులు, కళాజ్యోతి కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు గొట్లూరు విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల అనంతపురంలో ఆర్ట్స్ కాలేజీలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ స్కూల్ గేమ్స్ హాకీ జిల్లా జట్టు ఎంపికలో ధర్మవరం మండలం గుంటూరు గ్రామం ఉన్నత పాఠశాల నుండి జిల్లా హాకీ జట్టుకు అండర్-17 విభాగంలో లక్ష్మీ, రవితేజ, అండర్-14 విభాగంలో విజయ్ కుమార్ తేజశ్రీ దుర్గ రెండు విభాగాలలో కలిపి 6 మంది ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు జగన్నాథం, ఫిజికల్ డైరెక్టర్ రఘునాథరావు తెలి పారు. ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంటులో జిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్‌తో పాటు పిడి ఉపాధ్యా యులు, గ్రామస్తులు అభినందన తెలిపారు.

క్రీడలు మంచి భవిష్యత్తునిస్తాయి..

విశాలాంధ్ర-ధర్మవరం: చదువుతో పాటు క్రీడలు కూడా మంచి భవిష్యత్తును ఇస్తా యని శ్రీ సాయి కృపా బాలికల జూనియర్ కళా శాల డైరెక్టర్ పురు షోత్తం రెడ్డి,ప్రిన్సిపాల్ కొండ న్నలు పేర్కొన్నారు. బుధ వారం వారు మాట్లాడుతూ ఇటీవల అనంతపురం ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్- 19 కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు తమ కళాశాల విద్యార్థినీలు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినీలలో అయేషా, మేజబి, జయశ్రీ, కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు పశ్చిమగోదావరి జిల్లాలో త్వరలో జరిగే రాష్ట్రస్థాయి కబాడీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం డైరెక్టర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

నోటీసు..

పుట్టపర్తి మండలం బీడుపల్లి సర్వే నెంబర్ 20 విస్తీర్ణం 2:58 పోలేపల్లి మహేంద్రలక్ష్మి ప్రసాద్ S/o పీఎం గురుమూర్తి MUT230906001938 06/09/2023 పేరుకు పట్టాదారు పాసుపుస్తకంలు/ వెబ్లాండ్ నందు వారి పేర్లు నమోదు చేయుటకు దరఖాస్తు చేసిఉన్నారు. ఈ విషయమే గ్రామ సచివాలయం/మరియు పబ్లిక్ ప్లేసెస్ నందు ఫారం-8 నోటీసు అంటించడమైనది. దరఖాస్తుదారుడు ఇచ్చిన అర్జీపై ఆక్షేపణలు/ అభ్యంతరాలు ఉన్న ఎడల తాసీల్దార్ వారి కార్యాలయం పుట్టపర్తి కార్యాలయం నందు తహసీల్దార్ పుట్టపర్తి వారికి వ్రాతపూర్వకముగా సరైనా ఆధారములతో ఇవ్వవలసిందిగా పత్రికా ప్రకటన మూలకంగా తెలియజేయడమైనది.

తహసీల్దార్, పుట్టపర్తి
శ్రీ సత్యసాయి జిల్లా

తిప్పేపల్లిలో ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-ధర్మవరం : మండల పరిధిలోని తిప్పేపల్లి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీ వాణి ట్రస్ట్, సమరసత సేవా సంస్థల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ దేవాలయంలో బుధవారం విగ్రహ ప్రాణప్రతిష్ట చేయడం జరిగింది. మంగళ, బుధవారాలు వేద పండితుల ఆధ్వర్యంలో హెూమం, వేద పారాయణం, భజన తదితర అనేక కార్యక్రమాలు శాస్త్రరోక్తంగా నిర్వహించి, బుధవారం ఉదయం ప్రాణ ప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమరసత సేవా సంస్థ రాయలసీమ జోనల్ కన్వీనర్ చౌదూరు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఇప్పటివరకు 810 దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. హైందవ ధర్మంలో అన్ని కులాలు సమానమేనని, కానీ కొన్ని విదేశీ శక్తులు కుట్ర పన్ని హైందవ ధర్మాన్ని దెబ్బతీయటానికి అనేక కుయుక్తులు పన్నుతున్నాయని తెలిపారు. అంటరాని వారిగా భావించే హరిజన గిరిజనలకు దేవస్థానాలు నిర్మించి సమానత్వం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. టీటీడీ శ్వేతా భవనంలో ఇప్పటికే వేలాదిమంది హరిజన, గిరిజనులకు పౌరోహిత్యంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని, వారు ఇప్పటికే అనేక దేవాలయాల్లో, శుభకార్యాలలో పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ దేవాలయలో నిష్టతో పూజలు నిర్వహించి, ప్రజలలో భక్తిభావాన్ని పెంపొందించి, హైందవ సంస్కృతిని ప్రచారం చేయాలన్నారు. అదే విధంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించడానికి ఒక ఉపాధ్యాయురాలి కూడా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా సంస్థ జిల్లా కన్వీనర్ సుధాకర, డివిజనల్ ప్రచారక్ నాగరాజు, డివిజనల్ కన్వీనర్ సాకే లక్ష్మీనారాయణ, రామకృష్ణ, ఆలయ కమిటీ కార్యదర్శి లింగన్న, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైకాపా మండలాధ్యక్షుడిగా స్టూడియో శ్రీనివాస్

విశాలాంధ్ర - అగళి : వైసీపీ మండల అధ్యక్షుడిగా స్టూడియో శ్రీనివాస్‌ను పార్టీ అధిష్టానం నియమించింది. ఇతను గతంలో కూడా కన్వీనర్‌గా పని చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకముంచి ఈ పదవి రావడానికి కారణమైన ఎమ్మెల్యే తిప్పేస్వామికి, జడ్పీటీసీ అనంతరాజుకి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలం లోని నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేసి జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్య మంత్రిని చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

యువకుడు ఆత్మహత్య..

విశాలాంధ్ర-పెనుకొండ: అమ్మవారిపల్లిలో రఘుపతి(25) అనే యువకుడు బుధవారం యువకుడు ఆత్మహత్య చేసుకు న్నాడు. తమిళనాడుకు చెందిన ఇతను అరుణాచల ట్రావెల్స్‌లో పనిచేస్తున్నాడు. తాను తను బాడుగకు ఉన్న రూములో ఉరి వేసుకున్నాడు. పెళ్లి కాలేదు,తల్లి తండ్రులని విచారించగా తాగుడుకు బానిస అయ్యాడని, ఇక్కడ అతనికి ఎటువంటి ఇబ్బందులూ లేవనీ తెలిసిందని ఎస్సై రమేష్ బాబు తెలిపారు.